
# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 15 - మే - 2026 : పేజీలు 8



## నేడు సీఎం చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌లు సత్యసాయి జిల్లాలో పర్యటన

### బ్రాహ్మణపల్లి వద్ద రు.లక్ష కోట్ల యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన




**అనంతపురం. మే 14 మనంబ్యూరో:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సత్యసాయి జిల్లాలో పర్యటించనున్నారు. పుట్టపర్తి మునిసిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి వద్ద రు.లక్ష కోట్లతో నిర్మించబోవుయుద్ధవిమానాలతయారీ ప్రాజెక్టు కు వారు శంకుస్థాపన చేయ నున్నారు. ఇందుకు సంబంధించిన


మిగతా 2లో

# ఆర్డీటీ సేవలు దేశానికే ఆదర్శం

✦ బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి నారా లోకేష్ ✦ జీవితాంతం ఆర్డీటీకి అండగా ఉంటాం ✦ ఫాదర్ ఫెర్రర్ సేవలు అమోఘం ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది





**అనంతపురం మే 14 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రిని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ పెర్రర్ సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఫాదర్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెరెర్ , కుమారుడుమంచోఫెరెర్‌లతోప్రత్యేకంగా సమావేశమయ్యారు.మంత్రి మాట్లాడుతూ అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో గత 55 ఏళ్లుగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ రంగాల్లో ఆర్డీటీ చేసిన సేవలు ప్రజల జీవితాలను మార్చాయని కొనియాడారు.ఆర్డీటీకి ఎప్పుడైనా సమస్య వచ్చినా ప్రభుత్వం అండగాఉంటుంది. వ్యక్తిగతంగా కూడా పూర్తి సహకారం అందిస్తాను" అని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ అనుమతులు కొనసాగేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంతో చర్చించి సహకరించారని గుర్తుచేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీటీ సేవలను విస్తరించాలని, అన్ని జిల్లాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మంచో ఫెరెర్ మాట్లాడుతూ, ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు నిరంతరం


మిగతా 2లో











# మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

- ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి లోకేష్
- మంత్రి లోకేష్ చొరవతో ఆర్డీటీకి ఎఫ్ సీఆర్ఏ అనుమతులు మంజూరు
- ఆర్డీటీ సేవలు కొనసాగేలా చూస్తానని యువగళం పాదయాత్రలో హామీ
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారా లోకేష్
- మంత్రి హోదాలో తొలిసారి ఆర్డీటీకి వచ్చిన నారా లోకేష్‌కు ఘనస్వాగతం
- ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి
- తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు పరామర్శ



**అనంతపురం మే 14 మనం బ్యూరో :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ఆర్డీటీ(రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని గురువారం సాయంత్రం విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ సందర్శించారు. అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి 2021లో ఎఫ్ సీఆర్ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యువల్‌ను కేంద్ర ప్రభుత్వం


మిగతా 2లో








## రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబికా



**పుట్టపర్తి మే 14 మనంన్యూస్ :** ఉమ్మడిఅనంతపురంజిల్లాపర్యటనకై విచ్చేసిన రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి నారా లోకేష్‌కు గురువారం సాయంత్రం పుట్టపర్తి విమానాశ్రయంలోఅనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విజయవాడ గన్నవరంవిమానాశ్రయంలోప్రత్యేక విమానంలోబయలుదేరి పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని బత్తలపల్లిలోని ఆర్డిటి అస్పత్రికి చేరుకున్నారు.

## నేడు సీఎం చంద్రబాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాధ్ సింగ్‌లు సత్యసాయి జిల్లాలో పర్యటన

ఏర్పాట్లు పూర్తీ అయ్యాయి. ఈ సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇక సీఎంటూర్ షెడ్యూల్ విషయానికి వస్తే శుక్రవారం ఉదయం 8.15 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి లోని తన నివాసం నుండి కారులో బయలుదేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో 9.45గంటలకుపుట్టపర్తి విమా నాశ్రయానికి చేరుకుంటారు. అదేవిదంగా కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్ న్యూఢిల్లీ నుండిప్రత్యేకవిమానంలోపుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. ఇరువురుకలసిరోడ్డు మార్గానశంకుస్థాపనకార్యక్రమానికి బయలుదేరి వెళ్తారు.

# నగరంలో పారిశుధ్ధ్యంను మరింత మెరుగుపరచాలి

- 20 రోజుల్లో మార్పు రావాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ మే 14 మనంన్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్ధ్యంను మరింత మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరంలో శానిటేషన్ నిర్వహణపై నగరపాలక సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్ల పరిధిలో శానిటేషన్ కు సంబంధించి డోర్ టు డోర్ మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. చెత్తను తీసుకుని వెళ్లే వాహనాలకు సంబంధించి రియల్ టైం మానిటరింగ్ కోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నగరంలో పారిశుధ్ధ్యం మెరుగుకు సంబంధించి 20 రోజుల్లో ఖచ్చితంగా మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం వారిగా డస్ట్ బిన్ లను ఎప్పుడు తొలగిస్తారు, ఏ సమయంలో తొలగిస్తారు అనేది ప్రణాళిక ఉండాలన్నారు. చెత్త తరలింపులో ప్రణాళిక సరిగా ఉండాలని, పారిశుధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఇన్చార్జి ఎంహెచ్వో సునీత, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## డి. హీరేహాళ్ మండల గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఎన్నికలు నిర్వహణ



**డి. హీరేహాళ్ మే 14 మనంన్యూస్ :** డి. హీరేహాళ్ మండల గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం ఎన్నికలు గురువారం (14-05-2026) ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈఎన్నికల్లోసంఘంనూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శివ రాజు, ఉపాధ్యక్షులుగా వరద రాజు, కార్య దర్శిగా పెద్దయ్య, కోశాధికారిగా వినయ్ కుమార్ రెడ్డి, సంయుక్త కార్య దర్శిగా మధు ఎన్నికయ్యారు. ఎన్నికలప్రక్రియను డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు ఎన్నికల అధికారిగాపర్యవేక్షించగా, రెవెన్యూఇన్స్పెక్టర్సాయి క్రిష్ణ వంశీ సహాయ ఎన్నికల అధికారిగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వీఆర్వోలులు జైపాల్, బాలాజీనాయక్,నాగరాజుతహసీల్దార్కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు. నూతనకమిటీసభ్యులకఅధికారులు, సహోద్యోగులు అభినందనలు తెలియజేశారు.



# ఆర్డీటీ సేవలు దేశానికే ఆదర్శం











సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో పాటు జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి వైద్యులతో, రోగులతో మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆర్డీటీ ప్రతినిధులు మంత్రిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. మంత్రి పర్యటన సందర్భంగా పరిటాలశ్రీరామ్ఆధ్వర్యంలోపెద్దఎత్తున తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బత్తలపల్లికి తరలివచ్చారు. మంత్రులు సవితమ్మ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, హిందూపూర్ ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనంతపురంలో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్, కార్యకర్తలు గ్రూపులకు అతీతంగా పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు







# మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం



నిలిపివేసింది. దీంతో విదేశీ నిధులు ఆగిపోవడంతో సేవా కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. ప్రజలజీవితాల్లోభాగమైనఆర్డీటీసేవలు నిరంతరాయంగా అందేలా చూస్తానని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం రాగానే మంత్రి లోకేష్ ఆర్డీటీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి లోకేష్ చొరవతో కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్ సీఆర్ఏ అనుమతులు మంజూరుచేసింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మంత్రి హోదాలో తొలిసారి ఆర్డీటీకి వచ్చిన నారా లోకేష్ కు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆర్డీటీ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ డాక్టర్ పి.లలితా దేవి, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజానీకం ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన మంత్రి లోకేష్.. ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. మాంచో ఫెర్రర్ మాతృమూర్తి అన్నే ఫెర్రర్, సోదరి యమున, సోదరి భర్త సంజీవ్ తో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఆసుపత్రిలోఅందిస్తున్న వైద్య సేవలను ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్ మంత్రి లోకేష్ కు వివరించారు. అనంతరం ఆసుపత్రిలోని చిన్న పిల్లల వార్డులోకి వెళ్లిన మంత్రి లోకేష్.. అక్కడ తలసేమియాతో బాధపడుతూ చికిత్స పొం దుతున్న పలువురు చిన్నారులను పరామర్శించారు. సింధూరా, గురు లోకేష్, పార్థసారథి, చైత్రశ్రీ, విక్రమాదిత్యా రెడ్డితో లోకేష్ సరదాగా సంభాషించారు. బాగా చదవాలని,తల్లిదండ్రులనుబాగా చూసుకోవాలం టూ వారిలోఉత్సాహంనింపారు. చిన్నారుల తల్లిదండ్రులను పలకరించారు. ఆర్డీటీ గురించి ఎలా తెలుసుకున్నారని వారిని ప్రశ్నించారు. చిన్నారు లకు అందుతున్న చికిత్స వివరాలను ఈ సందర్భంగా



వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసు పత్రి సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలోఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్, ఆర్డీటీ హాస్పిటల్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ డాక్టర్పి.లలితాదేవితోపాటుమంత్రులుపయ్యా వుల కేశవ్,అనగానిసత్యప్రసాద్,ఎస్.సవిత, ఎమ్మెల్యే లు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, కాలవ శ్రీనివాసులు,బండారుశ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# రక్షణ యుద్ధ విమానాల తయారీ కేంద్రం రాకపై పరిటాల సునీత హర్షం

- జిల్లాకే ఇది తలమానికంగా ఉంటుందన్న ఎమ్మెల్యే సునీత
- ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు
- కుటుంబంలో శుభకార్యం వలన హాజరు కాలేకపోతున్నట్టు తెలిపిన సునీత



**అనంతపురం, మే 14, మనంన్యూస్ :** దేశరక్షణరంగంలోఅత్యంత కీలకంగా భావిస్తున్న.. 5వ తరం యుద్ధ విమానం ('అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్') తయారీ పరిశ్రమ శ్రీసత్యసాయి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది జిల్లాకే తలమానికంగా మారనుందని ఆమె చెప్పారు. ఈ పరిశ్రమకు భూమి పూజ చేసేందుకు శుక్రవారం జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఆమె ముందస్తుగా స్వాగతం పలికారు. పుట్టపర్తిలో రూ.15వేల కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర రక్షణ రంగ సంస్థ డీఆర్డీవో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 600 ఎకరాల భూమి కేటాయించిందన్నారు. ఈప్రాజెక్టుకుఅను బంధంగా యూనిట్ల ఏర్పాటు ద్వారా పెట్టుబడులు రానున్నాయన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే సాధ్యమవుతోందన్నారు. శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన కుటుంబంలో (హైదరాబాద్) ఒక ముఖ్యమైనశుభకార్యం ఉండటం వలన ఈ కార్యక్రమానికి తానుహాజరుకాలేకపోతున్నట్టు ఎమ్మెల్యే సునీతతెలిపారు. అలాగేమంత్రి నారాలోకేష్ కార్యక్రమంలో కూడా పాల్గొనాల్సి ఉన్నా.. ఈ కార్యక్రమం వలన హాజరు కాలేక పోతున్నానని చెప్పారు.

# నీట్ 2026 పేపర్ లీకేజీపై కేంద్రాన్ని నిలదీసిన ఏఐఎస్ఎఫ్

▪ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ ▪ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం దారుణమని ఆగ్రహం



**బెలుగుప్ప మే 14 మనం న్యూస్ :** దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నీట్ 2026పరీక్షాపత్రంలీకేజీ వ్యవహారంపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం తీవ్ర స్థాయిలో స్పందించింది. పరీక్షా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విశ్వాసం దెబ్బతింటోందని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గపర్తి చందు డిమాండ్ చేశారు. గురువారం ఉరవకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశం కోసం కఠినంగా శ్రమిస్తున్న సమయంలో నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ప్రతిఏడాదిపరీక్షల నిర్వహణలో లోపాలు, అవకతవకలు, సాంకేతిక సమస్యలు బయటపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగానిర్వహించాల్సినబాధ్యత కలిగిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై ఇప్పటికే అనేక ఆరో పణలు ఉన్నాయని,అయినప్పటికీ కేంద్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిందని ఆరోపించారు. నీట్ వంటి కీలక పరీక్షల్లో పేపర్ లీకేజీలు జరగడం వల్ల గ్రామీణ, పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందన్నారు.కోచింగ్ మాఫియా, మధ్యవర్తులు, అవినీతి వలయం కారణంగా ప్రతిభకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే, కొందరు డబ్బు, ప్రభావంతో ప్రశ్నాపత్రాలు సంపాదించడం విద్యా వ్యవస్థ పతనానికి నిదర్శనమని అన్నారు.కేంద్ర ప్రభుత్వంవెంటనే పూర్తి స్థాయి న్యాయ విచారణకు ఆదేశించి, పేపర్ లీకేజీ వెనుక ఉన్న అసలు నిందితులనుకఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులోఇలాంటిఘటనలుపునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన వైఫల్యాల కారణంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఆందోళన, మానసిక ఒత్తిడికి గురవుతున్నారనిచందుపేర్కొన్నారు. పరీక్షా వ్యవస్థపై విశ్వాసం పునరుద్ధరించాలంటే బాధ్యులపై కఠిన చర్యలతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం అవసరమని స్పష్టం చేశారు. అలాగే నీట్ పరీక్షలను నిర్వహిస్తున్న ఎన్టీఏను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ విస్తృత పర్యటన



**ధర్మవరం అర్బన్, మే 14, మనంన్యూస్ :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్యవిద్యశాఖామాత్యులు,ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ మే 15, 16 తేదీల్లో పుట్టపర్తి, ధర్మవరం, అనంతపురం ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయంప్రకటనవిడుదల చేసింది. పర్యటనలో భాగంగాఅభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, సమీక్షా సమావేశాలు మరియు భారతీయ జనతా పార్టీ శిక్షణ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొనన్నారు.శుక్రవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలో ఏరోనాటికల్ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విమాన సమీకరణ మరియు విమాన పరీక్ష కేంద్ర శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ అభివృద్ధికి, సాంకేతిక రంగ ప్రోత్సాహానికి దోహదపడనుందని పేర్కొన్నారు.అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ధర్మవరం ఎన్డీయే కార్యాలయంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోనున్నారు. తర్వాత సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు.అదేవిధంగా సాయంత్రం 5 గంటలకు ధర్మవరం పట్టణంలోని సీఎన్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన నూతన గృహాలను ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది.శనివారం ఉదయం 10 గంటలకు ధర్మవరం ఎన్డీయే కార్యాలయంలో గృహ నిర్మాణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొననున్నారు. గృహ నిర్మాణ ప్రాజెక్టుల పురోగతి, ప్రజలకు అందుతున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించనున్నట్లుతెలిపారు.అనంతరంమధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం జిల్లా మన్నిల గ్రామంలోని శ్రీకృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించే భారతీయ జనతా పార్టీ శిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.ఈ రెండు రోజుల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది.

# పరిశ్రమల హబ్‌గా ఆంధ్రప్రదేశ్ పుట్టపర్తికి భారీ పరిశ్రమల వరం



**పుట్టపర్తి, మే 14 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి పరిశ్రమల రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆమడగూరు మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో ఏర్పాటు కానున్న భారీ రక్షణ యుద్ధ విమానాల తయారీ యూనిట్‌కు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ హాజరుకానున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి , సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాయలసీమ కోఆర్డినేటర్ దామచర్ల సత్యనారాయణ, టీడీపీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఆమడగూరు మండలంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో రక్షణ రంగానికి చెందిన యుద్ధ విమానాల తయారీ యూనిట్ ఏర్పాటు కావడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో సత్యసాయి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపురావడంతోపాటువేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అదే విధంగా ఆమడగూరు మండలం లోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో రూ.51 వేల కోట్ల వ్యయంతో భారీ సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుండటాన్ని ఆమె స్వాగతించారు. ఈ రెండు మెగా ప్రాజెక్టుల ద్వారా దాదాపు 20 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు.పుట్టపర్తి ప్రాంత అభివృద్ధిలో ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని, పరిశ్రమలురావడంద్వారాస్థానికయువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతాయని నేతలు అభిప్రాయపడ్డారు. రక్షణ రంగ పరిశ్రమలతో పాటు పునర్వినియోగ శక్తి రంగంలోనూ పుట్టపర్తి ప్రత్యేక గుర్తింపు పొందనుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఎల్ఐసి నరసింహులు, గంగాధర్ నాయుడు, రామారావు, లక్ష్మణరావు, రాయల్ మురళి, జెవెల్ మురళి, గౌస్మొద్దీన్, తాజ్, అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణప్రసాద్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

- **రక్షణ యుద్ధ విమానాల తయారీ యూనిట్, రిలయన్స్ సోలార్ ప్రాజెక్ట్‌తో వేలాది ఉద్యోగాలు**
- **పుట్టపర్తిలో లక్ష కోట్ల రక్షణ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన**
- **ఆమడగూరులో రూ.51 వేలకోట్ల రిలయన్స్ సోలార్ యూనిట్**
- **20 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు**



# మంత్రి నారా లోకేష్ కార్యక్రమానికి మల్లేనిపల్లి నుంచి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



**ధర్మవరం అర్బన్ మే 14 మనంన్యూస్ :** ధర్మవరం మండలం మల్లేనిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బత్తలపల్లికి తరలి వెళ్లారు. గ్రామ టీడీపీ నాయకుడు చంద్ర ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలు,నినాదాలతోగ్రామంలో రాజకీయ ఉత్సాహ వాతావరణం నెలకొంది. యువత,మహిళలుసహా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేకవాహనాలలోబత్తలపల్లికిచేరుకున్నారు.మంత్రి నారా లోకేష్ ప్రసంగాన్ని వినేందుకు కార్యకర్తలు ఆసక్తి చూపగా, పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు చర్చించినట్లు సమాచారం. చంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి మల్లేనిపల్లి గ్రామం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



# జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ని కలిసిన నూతన జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి



**అనంతపురం, కలెక్టరేట్ మే 14 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీకాన్ఫరెన్స్‌హాల్‌లోగురువారం జిల్లాకలెక్టర్ ఓఆనంద్‌ని నూతన జిల్లా పరిషత్‌సీఈఓవిజయలక్ష్మిమర్యాదపూర్వకంగాకలిసిపూలమొక్క అందజేశారు

# ఘనంగా గుర్రం శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



**ధర్మవరం అర్బన్ మే 14 మనంన్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు గుర్రం శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కార్యాలయంలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కేక్‌కట్ చేసిగుర్రంశ్రీనివాసరెడ్డికి తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంనాయకులు,కార్యకర్తలుస్వీట్స్‌తినిపిస్తూఅభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ రమేష్, ఎం. చౌడప్ప, మాసపల్లి సాయికుమార్, కునుతూరు గోపాల్, పెద్దిరెడ్డి శ్రీనివాసులు,గంగాధర్‌నాయుడు,ఎస్పీభాషా,భార్గవ్,అంజి, ప్రవీణ్, చిరువర్ధన్ రెడ్డి, నాగ, దిలీప్, కుమార్, నామాల రామాంజనేయులు, నారాయణస్వామి, ముకేష్ తదితరులు పాల్గొని గుర్రం శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## లేపాక్షి చిన్న చెరువులో అక్రమ మట్టి తరలింపు

### పట్టించుకోని అధికారులు



**లేపాక్షి, మే 14 మనంన్యూస్** : లేపాక్షి మండలంలోని చిన్న చెరువులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలింపు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీయంత్రాలతో చెరువులో నుంచి మట్టిని తరలిస్తున్నప్పటికీ సంబంధిత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ మట్టి తవ్వకాల వల్ల చెరువు పరిరక్షణకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపుపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## వైఎస్సార్సీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 14 మనంన్యూస్** : మండల పరిధిలోని బుడ్డారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త సురేంద్ర గుండెపోటుతో మృతి చెందడంతోగ్రామంలోవిషాద వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి మృతుడు సురేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతితెలియజేసినఆయన,పార్టీతరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, సురేంద్ర కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీనాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసిన తెదేపా నాయకులు



**బత్తలపల్లి, మే 14 మనంన్యూస్** : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలో మండల తెదేపా నాయకుడు రామాపురం మాదినేని చెన్నకేశవులు (లెజండ్ కేశవ) వచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు 3 వాహనాలలో తెప్పించి నాలుగు రోడ్లకు వాహనాలను తిప్పుతూ పంపిణీ చేశారు. 10వేల మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసినట్లు తెలిపారు. మాదినేని సందీప్, కందేరి పాలరమణ, దరూరు రామ్మూర్తినాయుడు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు

### విజయవాడలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, సహచర మంత్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన పయ్యావుల కేశవ్

**అనంతపురం. మే 14 మనంన్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విజయవాడలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, సహచర మంత్రుల సమక్షంలో మంత్రి పయ్యావుల కేశవ్ కేక్ కట్ చేయగా, సహచర మంత్రులు మంత్రి కేశవ్‌కి ఆప్యాయంగా కేక్ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రులు నారా



లోకేష్,అనగాని సత్యప్రసాద్, అనంతపురం జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ.భరత్, సత్యసాయి జిల్లాకు చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,మంత్రి పయ్యావుల కేశవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు మంత్రి పయ్యావుల కేశవ్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మిత సమయంలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

**అనంతపురం, మే 14 మనంన్యూస్ ప్రతినిధి :** నిర్మిత సమయంలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరులో అహుడాకు సంబంధించిన ఎంఐజి లేఅవుట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను జాయింట్‌కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ అహుడాకు సంబంధించిన ఎంఐజి లేఅవుట్ లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులను పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అహుడా ఈఈ దుష్యంత్, ఇంచార్జి తహసీల్దార్ అరుణ, ఆర్ఐ సందీప్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గుత్తి ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ



### నేర కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారుల ఆదేశాలు

**గుత్తి, మే 14 మనంన్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు గురువారం గుత్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి నేర రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అనంతపురం పి. నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం అనంతపురం ఎస్.కె.డి.వి. ప్రసాద్ మరియు జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి అనంతపురం బి. రామమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రేవ్ క్రైమ్, నాన్-గ్రేవ్ క్రైమ్ కేసుల్లో అండర్ ఇన్వెస్టిగేషన్‌లోఉన్నకేసులపురోగతిని సమీక్షించారు. అలాగే వాహనాల డిస్పోజల్, ఎన్‌డీబీడబ్ల్యు కేసులు,ఎన్‌డీపీఎస్‌కేసులపైసమగ్రంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతంచేసి,ఛార్జ్‌షీట్లుదాఖలు చేసిన కేసుల్లో తక్షణమే సీసీ నంబర్లు పొందాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఎన్‌డీపీఎస్ కేసుల్లో ఇన్వెంటరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత కేసుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలనిసూచించారు. తదుపరిజిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆధ్వర్యంలో 8 కేసుల్లో స్వాధీనం చేసిన 81.56 లీటర్ల నాటు సారాయిని, 2 కేసుల్లో 128 టెట్రా ప్యాక్స్ (90 ఎంఎల్) కర్ణాటక రాష్ట్ర మద్యం, 27 డీపీఎల్ కేసుల్లో 54.18 లీటర్ల ఐఎంఎల్‌మద్యాన్నిధ్వంసంచేశారు. ఈ కార్యక్రమంలోగుత్తిప్రొహిబిషన్,ఎక్సైజ్ఇన్స్పెక్టర్ కే ఉమాదేవి, సబ్-ఇన్స్పెక్టర్లు పి. గోపాల్, యం అస్లాం బేగ్, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## రక్షణ యుద్ధ విమానాల తయారీ కేంద్రం రాకపై పరిటాల సునీత హర్షం

- జిల్లాకే ఇది తలమానికంగా ఉంటుందన్న ఎమ్మెల్యే సునీత
- సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు

**అనంతపురం మే 14మనం న్యూస్ ప్రతినిధి :** దేశరక్షణరంగంలోఅత్యంతకీలకంగా భావిస్తున్న... 5వ తరం యుద్ధ విమానం ('అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్') తయారీ పరిశ్రమ శ్రీసత్యసాయి జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.. ఇది జిల్లాకే తలమానికంగా మారనుందని ఆమె చెప్పారు. ఈ పరిశ్రమకు భూమి పూజ చేసేందుకు శుక్రవారం జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ లకు ఆమె ముందస్తుగా స్వాగతం పలికారు. పుట్టపర్తిలో రూ.15వేల కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర రక్షణ రంగ సంస్థ డీఆర్డీవో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం 600 ఎకరాల భూమి కేటాయించిందన్నారు. ఈప్రాజెక్టుకు అనుబంధంగా యూనిట్ల ఏర్పాటు ద్వారా పెట్టుబడులు రానున్నాయన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే సాధ్యమవుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన కుటుంబంలో (హైదరాబాద్) ఒక ముఖ్యమైన శుభకార్యం ఉండటం వలన ఈ కార్యక్రమానికి తాను హాజరు కాలేకపోతున్నట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ కార్యక్రమంలో కూడా తాను పాల్గొనాల్సి ఉన్నా.. ఈ కార్యక్రమం వలన హాజరు కాలేక పోతున్నానని చెప్పారు...



# ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చిన వినతులు పరిష్కరానికి చర్యలు

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**మడకశిర,మే 14,మనంన్యూస్:** ప్రజా సమస్యల పరిస్కార వేదికలో ప్రజలనుండి వచ్చిన వినతులు పరిష్కరానికి ప్రత్యేక చర్యలు చేపట్టి నట్లు ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గురువారం జరిగిన ప్రజా సమస్యల పరిస్కారం వేదికకు అనూహ్య స్పందన లభించింది. తమ తమ సమస్యలు పరిస్కారం కోసం నియోజక వర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు హాజరై ఎమ్మెల్యే కు వినతి పత్రములు సమర్పించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా అయన అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీదారులకుసత్వరన్యాయం జరిగేలా అధికారులు జాప్యంచేయకుండా,నిర్ణితగడువులోగా పరిష్కరించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకొంటామని అయన అర్జీ దారులకు భరోసా



నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,అగళి జడ్పీటీసీ ఉమేష్,టిడిపి క్లస్టర్కన్వీనర్,మాజీసర్పంచ్గుండుమల చంద్రప్ప, రొళ్ల సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి, మడకశిర,రొళ్ల,అగళి టిడిపి మండల కన్వీనర్లు కల్లుమర్రి నాగరాజు,జికె ఈరన్న,మధుడి తిప్పేస్వామి, మడకశిర సింగల్ విండో అధ్యక్షుడు నరేష్ ఖన్నా,తదితరులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్న సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి 22 సంవత్సరాలు పూర్తి

– రైతన్నలకు ఉచిత విద్యుత్ అమలుకు తొలి సంతకం



**మడకశిర,మే 14,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పాలనకు 2004,మే 14న శ్రీకారం చుట్టి 22సంవత్సరాలు పూర్తి కావడంతో మడకశిరలో వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. వైఎస్ఆర్ సర్కిల్ లోని మహానేత రాజన్న విగ్రహం నకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ 2004 మే 14న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తక్షణమే కష్టాల కడలిలో ఉన్న రాష్ట్ర రైతన్నలకు విద్యుత్ బకాయిలు మాపి చేస్తూ,ఉచిత విద్యుత్ అమలుకు తొలి సంతకం చేసిన విషయం తెల్సిందే నన్నారు. అప్పడి నుండి 2009 సెప్టెంబర్ 2వరకు రాజన్న సంక్షేమ పాలన సాగిందన్నారు. ఏది ఏమైనను అపార భగీరథుడు,దివంగత మహానేత డాక్టర్ వైఎస్ అజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలన యావత్ భారత దేశానికే ఆదర్శంగా నిలిచిన్నన్నారు. తద్వారా రాజన్న ప్రతి రైతన్నలు పేదలు,విద్యార్థులు,తదితరుల గుండెల్లో గూడు కట్టుకున్నారని వైఎస్ఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్పీ సారు న్యాయం చేయండి

ఆలుమూరు రంగనాయకులు శ్రీదేవి



**అనంతపురం మే 14 మనం న్యూస్ :** అనంతపురం రూరల్ మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన రంగనాయకులను కిడ్నాప్ చేసి నెలరోజులుగడుస్తున్నా పోలీసులు నిందితులపై చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారంబాధితుడురంగనాయకులు మాట్లాడుతూ తమ కుటుంబ కలహాలను వ్యక్తిగత విషయాలను అడ్డుపెట్టుకుని చల్లవారిపల్లెకు చెందిన తిరుపాల్ నాయుడు, రామానాయుడు అతని భార్య శ్రీదేవిలు తన ఆస్తిపై కన్నేసి ఎలాగైనా మా అస్థి రాయించుకోవాలి అని దురాశతో మా బంధువు సరస్వతినిఅడ్డం పెట్టుకొనివ్యక్తిగత ఫోటోలు బహిర్గతం చేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందులో భాగంగానే తనను ఏప్రిల్ 2వ తేదీ కిడ్నాప్ చేసినట్లుబాధితుడురంగనాయకులు ఆరోపించారు. జరిగినసంఘటనపై నాభార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో తనను గ్రామీణ పోలీస్ స్టేషన్ వద్ద వదిలి పారిపోయినట్లు బాధితుడు రంగనాయకులు తెలిపాడు. చల్లా వారి పల్లి కి చెందిన తిరుపాల్ నాయుడు అనంతపురం రూరల్ మండల పరిధిలో ఉన్న ఆలుమూరు చెందిన రామానాయుడు అతని బార్య శ్రీదేవి ముఠాను ఏర్పాటు చేసుకొని తన బర్త ను కిడ్నాప్ చేసి ఆస్తి కోసం డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. ఈ ముఠా వెనకాల తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు నాయకులు సహకారంతో కిడ్నాప్ చేసిన ఇప్పటివరకు పోలీసులు కేసు నమోదు చేయడం లేదని ఆవేదన చెందాడు. ఎస్పీ సారుమాకున్యాయంచేయమనివేడుకుంటు న్నామని,మేము ఎవరికీబాకీలేము, మా కార్ ఎత్తుకొని వెళ్ళారు, మమ్మల్ని కొట్టారు దీనిపై కంప్లైంట్ ఇచ్చిన కేసు నమోదు చేయలేదు ఎస్పీ సారు వారి నుండి నాకు ప్రాణహాని ఉంది. దయచేసి మమ్మల్ని కాపాడాలని ఆయన ఎస్పీ ని వేడుకున్నాడు.

# నూతన దంపతులను దీవించిన మాజీ ఎమ్మెల్సీ రాష్ట బాలల హక్కుల కమిషన్ సభ్యుడు



**మడకశిర,మే 14,మనంన్యూస్:** అమరాపురం మండలం,హేమావతి గ్రామానికి చెందిన ఉపాద్యాయుడు బోయ సూర్యనారాయణ కుమార్తె వివాహం ఇటీవలే జరిగిన విషయం తెల్సిందే. అనివార్య కారణాలవల్ల పెళ్ళికి వారు హాజరు కాలేకపోయినందున గురువారం వారు మడకశిర పట్టణంలోని తలారి వీధిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడి నివాసంనకు వారు వెళ్లి నూతన దంపతులను దీవించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానం మన్నించి తమ నివాసం చేరుకుని కొత్త జంటను ఆశీర్వదించిన సందర్బంగా ఆ ఇరువురికి శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, ఎమ్మెల్యే రాజు పిఏ బోయ రవికుమార్,రొళ్ల సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి,తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మారెమ్మ గుడి ప్రహరీ నిర్మాణానికి కందికుంట విరాళం



**గాండ్లపెంట, మే14 మనంన్యూస్** : మండలంలోని బనాన్ చెరువు పల్లి గ్రామంలో ఇటీవల గ్రామస్తులు మారెమ్మ గుడి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే గుడి చుట్టూ ప్రహరీ కూడా నిర్మాణం కోసం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రూ. లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని బుధవారం రాత్రి తెదేపా మాజీ మండల కన్వీనర్ కొండయ్య గ్రామానికి వెళ్లి మారెమ్మ గుడి నిర్వాహకులకు అందజేశారు. గతంలో ఎమ్మెల్యే గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు పై మొత్తాన్ని ప్రహరీ గోడ నిర్మాణం కోసం నగదును అందజేసినట్లు మాజీ మండల కన్వీనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేపల వలలో చిక్కుకుని వ్యక్తి మృతి



**చిలమత్తూరు, మే 14, మనంన్యూస్** : చేపలు పట్టడానికి వెళ్లి చేపల వలలో చిక్కుకునివ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోడూరు పంచాయితీలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సుమారు 3 రోజులు క్రితం కోడూరు గ్రామానికి ఆదిమూర్తి కుమారుడు పెద్ద రెడ్డప్ప (40)చేపల పట్టడానికి చెరువుకు వెళ్ళాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చేపలు పట్టే వలలో చిక్కుకుని నీళ్లలో పడి చనిపోయాడు. దాయదులైన పెద్ద నారాయణప్ప కుమారుడు గంగిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలో ప్రథమ స్థానంలో పిడుగు సంజయ్ సాహుల్

– అభినందనలు తెలిపిన ఉపాధ్యాయ సంఘాల నేతలు

**అనంతపురం, మే 14 మనంన్యూస్** : ఇటీవల రాష్ట్ర చెస్ సంఘం ఆధ్వర్యం లో విశాఖపట్నంలో మణి చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ అండర్ 11పోటీలలో అనంతపురం పట్టణానికి చెందిన పిడుగు సంజయ్ సాహుల్ ప్రథమస్థానంలో గెలుపు సాధించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి, ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర, ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర నాయకుడు ఉజ్వల్ , బిసి, ఓబిసి ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్,జిల్లానాయకులురామాంజనేయులు,రామన్నతదితరులు విజేత సంజయ్ సాహుల్ కి కేక్ కట్ చేసి, స్వీట్స్ తినిపించి అభినందనలు తెలిపారు. వారి విజయానికి బాటలు వేసిన తల్లిదండ్రులు బిసి, ఓబిసి ఉపాధ్యాయ సంఘంఅనంతపురంజిల్లాఅధ్యక్షుడుపిడుగుశ్రీనివాసులు, జయశ్రీ దంపతులకి దుశ్శాలువా తో సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



# బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ అక్రమ నిర్బంధం ఖండనీయం

**ధర్మవరం అర్బన్ మే 14 మనం న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ తో పాటు విద్యార్థి నాయకులను పోలీసులు అక్రమంగా నిర్బంధించడం ఖండనీయమని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బత్తలపల్లి పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేయడానికి వెళ్లాలని ప్రయత్నించినప్పటికీ, ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. శాంతియుతంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలనుకున్న విద్యార్థి, యువజన, రాజకీయ నాయకులను అడ్డుకోవడం సరైన విధానం కాదని తెలిపారు. ముఖ్యంగా సాకే వినయ్ కుమార్ను లక్ష్యంగా చేసుకుని వ్యవ హరించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజా స్వామ్యంలో వినతిపత్రం ఇవ్వడం ప్రతి పౌరుడి హక్కు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను నిర్బంధాలతో అణచలేరు. పోలీసు శాఖ చట్టబద్ధంగా వ్యవహరించి ప్రజా స్వామ్య హక్కులను గౌరవించాలి" అని అన్నారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను రాత్రి విడుదల చేసినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్, నారాయణస్వామి, విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ నామాల నాగార్జున, ఎన్ఎస్యూఐ రాయలచెరువు సురేష్, ఏఐఎస్బీ సాకే పోతలయ్య, ఆర్ఎస్ఎఫ్ సాకే హరి, పి.ఎస్. మంజుల నరేంద్ర, ఏఐఎస్యూ కనుమ దామోదర్ తదితరులు ఉన్నారు.



# పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం

**–కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల ఆత్మీయ ఆహ్వానం**

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 14 మనం న్యూస్ :** రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ మరియు ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం మధ్యాహ్నం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకోగా కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా ఆహ్వానించారు. విమానాశ్రయం వద్ద టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై సందడి చేశారు.


ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బీసీ సంక్షేమం, ఈడబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత కూడా పుట్టపర్తికి చేరుకున్నారు. మంత్రులకు హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి , అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,



పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్. రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి , బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు విష్ణు వర్ధన్ రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ జిల్లా ఎస్పీ . సతీష్ కుమార్ , జాయింట్ కలెక్టర్ . మౌర్య భరద్వాజ్ , పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ , తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.









## రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన ఎంపీ అంబికా


**పుట్టపర్తి. మే 14 మనం న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకై విచ్చేసిన రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కు గురువారం సాయంత్రం పుట్టపర్తి విమానాశ్రయంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో ప్రత్యేక విమానంలో బయలుదేరి పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని బత్తలపల్లిలోని ఆర్డిటి అస్పత్రికి చేరుకున్నారు.



## కుందుర్పిలో కుందుర్పమ్మ జాతర మహోత్సవాలు

**– ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**–నాలుగు రోజుల జాతర మహోత్సవాలు**



**కుందుర్పి, మే 14, (మనం న్యూస్):** గ్రామాన్ని ఎన్నివేలలా కంటికి రెప్పలా కాపాడేలా సురక్షితంగా రక్షించే గ్రామ దేవత ఆదిశక్తి స్వరూపిణి, గొప్ప మహిమాన్వితరాలు, భక్తులు కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారంగా విరిజిల్లే మహా కల్పవల్లి, శ్రీ కుందుర్పమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలును రానున్న జూన్ నెల 1 నుంచి 4న వరకు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు ఆ గ్రామ స్థులు పేర్కొన్నారు. గురువారం కుందుర్పి గ్రామం ఆలయంలో అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు .ఈ జాతర మహోత్సవాలు ప్రతి మూడు ఏళ్లకు ఓక సారి లేదా ఐదేళ్లకు ఒకసారి ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మందుగా కుందుర్పమ్మ ఆలయంలో గణపతి పుజాతో జాతర మహోత్సవాలు ప్రారంభం అవుతుంది. జూన్ 1న సోమవారం కుందుర్పమ్మ కొండపైన వెలసిన ఒకటి ప్రక్కన ఓకటి అనుసంధానంగా వెలసిన అక్క చెల్లి జంట కొలునులో గంగపూజ,పూజతో జాతరకు ప్రారంబానికి గ్రామపెద్దలు శ్రీకారం చుట్టుతారు. జూన్2న మంగళవారం కుందుర్పమ్మ దేవత మూర్తికి మహిళలుచే తలపైన ఎత్తుకొని జ్యోతులు ప్రదర్శన,3న బుధవారం అమ్మవారికి బణాలు దాన కార్యక్రమంను ,4న గ్రామంలో శాంతి చేకూరాలని పోతులు రాజుల ఆధ్వర్యంలో పాతప్ప దేవాలయం ముందు గావు కార్యక్రమం నిర్వహిస్తారు. కుందుర్పి గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ కుందుర్పిమ్మ జాతర మహోత్సవాలును తిలకించడానికి భక్తులు విరివిగా విచ్చేసి అమ్మ ఆదిశక్తి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ధర్మకర్త,ఏ, సత్యనారాయణ శాస్త్రి,మాజీ గ్రామ సర్పంచ్,కె, మారుతీశ్వరి, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ప్రజలకు భక్తులు కు పిలుపునిచ్చారు. కుందుర్పమ్మ జాయర నిర్వణ కోసం ఆ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబును తమ జాతరకు సహాయం చేయాలని అభ్యర్థించారు.అడిగిన వెంటనే అమిలినేని రూ,3,00,000లుకు సహాయం విరాళం ప్రకటించి ఉదార దాతృత్వంను చాటుకున్నారు.ఆయనకు పెద్దలు హర్షించి కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదుఏళ్ళు క్రితం జరిగిన జాతర కన్న ఈసారి మరింత బారీఏత్తున కుందుర్పమ్మ జాతరను వైభవ పేతంగా నిర్వహించేలా గ్రామస్తులు సంకల్పంతో తలపెట్టారు. ఇప్పటికే భక్తులు ఈ జాతర మహోత్సవాలును నిర్వహించడానికి ఏర్పాట్లు అన్ని సిద్ధం చేసుకొనే ప్రయత్నంలో నిమగ్నమైనారు అని తెలుస్తోంది. వేసవి కాలం దృష్ట్యా జాతర మహోత్సవాలు సందర్భంగా నీటికటకట కాకుండా సుమారు 12 వేలాదిమంది ప్రజలుకు తాగునీటి సౌకర్యం తీర్చడానికి నీటి ట్యాంకులు ద్వారా నీటి దాహార్తిని తీర్చాలని ప్రత్యేక అధికారులు, గ్రామ పెద్దలు ఇటివల నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు చర్చించి,నీటి దాహార్తి తీర్చడానికి చర్యలు తీసు కొంటామని వారు తెలిపారు.

## చీని రైతులను ఆదుకోవాలి... డి చెన్నప్ప యాదవ్

**శింగనమల మే 14 మనం న్యూస్ :** బోరు బావుల్లో నీళ్లు లేక ఎండిపోతున్న చీని, పండ్ల తోట రైతులు తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ , ఆధ్వర్యంలో సింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో ఎండిపోయిన చీని చెట్ల రైతులు భాస్కర్ నాయక్, తిరుపాల్ నాయక్, నాగ ముని, పండ్లతోటలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగనమల తాడిపత్రి నియోజకవర్గ ప్రాంతాల్లోనే దాదాపుగా ముప్పై గ్రామాలలో 2000 ఎకరాల్లో చేతికొచ్చిన చీని పంట నిట్ట నిలువుగా ఎండిపోయినది అంటే జిల్లా వ్యాప్తంగా పండ్ల తోట రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఒకసారి పాలకులు అధికారుల వ్యవస్థ ఆలోచన చేయండి కానీచాలామంది రైతులు ఆశతో ప్రైవేట్ ట్యాంకర్లు ద్వారా నీటిని వేలాది రూపాయలు ఖర్చుపెట్టి తెప్పించుకుని రక్షక తడులు అందిస్తున్న కూడా చెట్లు ఏమాత్రం బ్రతికే పరిస్థితి లేదు ఇంత జరుగుతున్న ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించిన పాపాన పోలేదు. చాలామంది రైతులు జిల్లా వ్యాప్తంగా మా బోరుబావులు ఎండిపోతున్నాయి మమ్మల్ని ఆదుకోవాలని జిల్లా అధికారులకి అర్జీలు ఇచ్చుకున్న ఫలితం మాత్రం శూన్యం కనీసం ఉద్యాన శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో ఇప్పటికైనా పరిశీలించి జిల్లా వ్యాప్తంగా ఏఏ పంటలు ఎండిపోతున్నాయి ఎన్ని బోరు బావులు ఎండిపోతున్నాయి వాటి నివేదికన జిల్లా స్థాయికి అధికారులకు అందించి వాటికి పంట నష్ట పరిహారం మరియు రక్షకతడులు అందించడానికి ప్రణాళికలను రూపొందించాలి ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పండ్ల తోట రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యమని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చీని పండ్ల



తోట రైతులకు నష్టపరిహారం అందించాలి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా రక్షకతడులుఅందించి చీని పండ్లతోట రైతులను కాపాడాలి జలసిరి ద్వారా ఉచితంగా బోర్లు వేయాలి పండించిన పంటలకు మీరు ప్రకటించిన మద్దతు ధరలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి అరకొరగా పండిన చీని రైతులను మార్కెట్లో దళారులు వ్యాపారులకు ముక్కె సరైన ధర లేక నష్టపోతున్నారు అందుకోసం కోల్డ్ స్టోరేజ్ లో ఏర్పాటు చేయాలి సకాలంలో బిందు తుంపర్ సేద్య పరికరాలు రైతులు అందించాలి స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు మద్దతు రైతులు అందించి ప్రభుత్వమే అన్ని రకాల పంటలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి మరి ముఖ్యంగా చిని పండ్ల తోటల రైతుల సమస్యల పైన పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని ఈనెల 18 వ తారీకు సోమ వారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉంటుంది జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రైతు సంఘం ద్వారా పిలుపునివ్వడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో మట్కా స్థావరంపై పోలీసుల దాడి

**– ఐదుగురి అరెస్ట్ -- రూ.25 వేల నగదు స్వాధీనం**

**గుత్తి, మే 14: ( మనం న్యూస్ ):** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గుంతకల్ డీఎస్పీ ఏ. శ్రీనివాస్ పర్యవేక్షణలో మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా గుత్తి పట్టణంలో పోలీసులు మట్కా స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. గుత్తి టౌన్ పరిధిలోని అమృత టాకీస్ వెనుక ఉన్న ఎస్సీ కాలనీలో బహిరంగంగా మట్కా నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో సీఐ రామారావు ఆధ్వర్యంలో పోలీసు బృందం దాడి చేపట్టింది. దాడిలో పురుషోత్తం ఇంటి వద్ద మట్కా నిర్వహిస్తున్న ఐదుగురిని పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో పురుషోత్తం, మస్తానమ్మ, సునీత, నాగేశ్వరి, చౌడమ్మ ఉన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.25,000 నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు, మట్కా చిట్టీలు మరియు ఇతర సామగ్రిని సీజ్ చేశారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ రామారావు మాట్లాడుతూ, పట్టణంలో ఎవరైనా మట్కా, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని కోరారు.





## మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు, శ్రేణులు

**కళ్యాణదుర్గం టౌన్ మే 14 మనం న్యూస్ :** ప్లకార్డులను ఆసక్తిగా తిలకించిన మంత్రివర్యులు లోకేష్ అనంతపురం అర్బన్ నాయకులు, కార్యకర్తల సమావేశం కోసం విచ్చేసిన టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి అనంతపురం ప్రజలకు అనేక సేవలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు ఫీజా=లా రెన్యూవల్ చేయించడంలో కీలక భూమిక పోషించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్డీటీ సేవలు పొందిన వారు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలకగా, ప్లకార్డులను మంత్రివర్యులు నారా లోకేష్ ఆసక్తిగా తిలకించారు.

## ఆర్టీసీ విశ్రాంత వృద్ధాప్య ఉద్యోగులు దరఖాస్తు చేసుకోండి...

### -ఎన్ఎంయు నాయకులు హరి మోహన్



**కదిరి మే 14 మనం న్యూస్:** కదిరి ఆర్టీసీ డిపో నందు వృద్దాప్య ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవలెననీ ఎన్ఎంయు హరి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిఎస్ ఆర్టీసీ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ లో సభ్యత్వము కలిగి 30.6.2025 కి ముందు పదవీ విరమణ,వాలంటీర్,వైద్య కారణాల రీత్యా వైదొలగిన ఏపిఎస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు సిసిఎస్ నుండి ఇవ్వబడే వృద్దాప్య ఆర్థిక సహాయం కొరకు 30.6.2026 లోగా దరఖాస్తు చేసుకోవాలని, సిసిఎస్ కార్యదర్శి తలాటం త్రాసు ప్రకటన జారీ చేసినట్లు, ఇందుకుగాను రిటైర్డు ఉద్యోగుల పొదుపు ఖాతాలో 14 శాతము వడ్డీ తీసుకునే వారు అనర్హులన్నారు.సర్వీసులో వుండి గడచిన ప్రతి సం..ములు రూ.55.00 లు ప్రకారము కనిష్టముగా రూ.1000.లు మొదలుకుని గరిష్టముగా రూ.2000.వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు, సిసిఎస్ మాజీ డెలిగేట్ కదిరి డిపో విశ్రాంత ఉద్యోగుల ప్రధాన సలహాదారుడు ఎన్ఎంయు నాయకులు మోక హరిమోహన్ తెలిపారు. దరఖాస్తు ఫారములు వాట్సప్ నెంబరు 7382861895 కు మెసేజ్ పంపాలన్నారు. ఈ ఆర్థిక సహాయం చెల్లింపులు 1.8.2026 నుండి ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి..

### – వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప

**కదిరి రూరల్ మే 14 మనం న్యూస్:**



ఈనెల 15న జరిగే గ్రామీణ సమ్మెను శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, గ్రామీణ పేదలకు ఉపాధి హక్కును కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న జి-రామ్ జి పథక విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల నాయకులు చేపడుతున్న సమ్మెలో భాగంగా సత్య సాయి జిల్లా వ్యాప్తంగా, నిర్వహించనున్న గ్రామీణ సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి బి కదిరప్ప పిలుపునిచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ సమ్మె ప్రచార కార్యక్రమాలు నిర్వహించామ న్నారు.ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లి కూలీలతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నామని. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకమే వేలాది పేద కుటుంబాలకు ఆధారంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నాయని విమర్శించారు. గ్రామీణ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల్లో అమలు చేస్తున్న ఫేస్ యాప్ విధానం వల్ల కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యల కారణంగా హాజరు నమోదు కాక వేతనాలు నిలిచిపోతున్నాయని అన్నారు. పని ప్రదేశాల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం, తాగునీరు, గుడారాలు, మెడికల్ కిట్లు అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వం అందించాల్సిన పలుగు, పార, తట్టలు వంటి పనిముట్లు కూడా సరఫరా చేయకపోవడం పట్ల కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు సరైన రక్షణ చర్యలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. అలాగే పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం వల్ల కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు మేరకు జరుగుతున్న ఈ గ్రామీణ సమ్మెలో ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో కూలీలు ఐక్యంగా ముందుకు వచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఊరి వాకిలి సురేష్ నాయుడు

### –పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు తప్పదన్న మంత్రి లోకేష్

**పుట్టపర్తి మే 14 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో రాష్ట్ర మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఊరి వాకిలి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగత కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, యువకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో మంత్రికి ఆత్మీయ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా సురేష్ నాయుడు హుడా చైర్మన్ పదవికి సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. వినతిని స్వీకరించిన మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

అలాగే మంత్రి పర్యటన విజయవంతం కావడానికి చేసిన స్వాగత ఏర్పాట్లు, కార్యకర్తల సమన్వయం పట్ల సురేష్ నాయుడిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హిందూపురం అంబేద్కర్ సర్కిల్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన



**– నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలి.**

**– కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి**

**– నీట్ ప్రవేశ పరీక్షను శాశ్వతంగా రద్దు చేయాలి**

**– ఎన్.టి.ఏ సంస్థ వైఫల్యానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి.**

**– కార్పొరేట్ కోచింగ్ మాఫియా అక్రమాలను అరికట్టి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వ్యవస్థను రద్దు చేయాలి.**

**పేద, గ్రామీణ విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలి.**

**హిందూపురం (మనం న్యూస్) మే 14:** ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాయి. సుమారు 22 లక్షల మంది విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశం పొందాలనే ఆశయంతో సంవత్సరాల పాటు కష్టపడి సిద్ధమై పరీక్ష రాయగా, పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాలు, పేపర్ లీకేజీలు, అక్రమాలు మరియు నిర్లక్ష్య ధోరణి కారణంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విద్యార్థుల జీవితాలతో ఇలా చెలగాటం ఆడటం అత్యంత దురదృష్టకరం. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రవేశ పరీక్షగా భావించే నీట్ పరీక్షపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినేలా జరిగిన ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పరీక్షా ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరిగాయి, ఎవరి ప్రమేయం ఉంది, కార్పొరేట్ కోచింగ్ సెంటర్ల పాత్ర ఏమిటి అనే అంశాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాలి. విద్యార్థుల కష్టాన్ని డబ్బు కోసం ఉపయోగించుకునే కోచింగ్ మాఫియాను అరికట్టకుండా ఉంటే భవిష్యత్తులో మరిన్ని అన్యాయాలు జరిగే ప్రమాదం ఉంది.పరీక్ష రద్దు కావడంతో ఇప్పటికే మానసిక ఒత్తిడికి గురైన విద్యార్థులకు మళ్లీ ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా తిరిగి పరీక్ష నిర్వహించాలి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సరైన భద్రతా చర్యలు తీసుకుని, ఎటువంటి అనుమానాలకు తావులేకుండా పరీక్ష నిర్వహించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన పేద విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటారు. అలాంటి విద్యార్థుల ఆశలను నిర్వీర్యం చేసే విధంగా వ్యవస్థ పనిచేయడం అన్యాయం.ఎన్.టి.ఏ సంస్థ పూర్తిగా వైఫల్యం చెందినందున, ఈ పరిస్థితికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పరీక్షా నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దేశ విద్యా వ్యవస్థను కాపాడాలంటే తప్పు చేసిన వారిపై ఉదాహరణాత్మక చర్యలు అవసరం. లేకపోతే విద్యార్థుల్లో న్యాయంపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. కార్పొరేట్ కోచింగ్ మాఫియా కారణంగా విద్యా రంగం వ్యాపారంగా మారిపోయింది. అధిక ఫీజులు వసూలు చేస్తూ, పేద విద్యార్థులకు అవకాశాలు దూరం చేస్తున్న ఈ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నియంత్రించాలి. అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలి. గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు కల్పించి, సామాన్య కుటుంబాల పిల్లలు కూడా వైద్య విద్యను అభ్యసించే పరిస్థితులు సృష్టించాలి.ఈ ఘటన దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర మచ్చ వేసింది. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడంలో విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఆటలాడే విధానాలకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర బద్రి గౌరీ శంకర్ సునీల్ రయాన్ నహీద్ తరుణ్ వంశీ అజయ్ కలందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి మే 14 మనం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టపర్తికి విచ్చేశారు. అందులో భాగంగా రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పుష్పగుచ్ఛం అందజేసి, టిడిపి నాయకులతో కలిసి పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నందు ఘనంగా స్వాగతం పలికారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో డా .బత్తల హరిప్రసాద్





**కదిరి రూరల్ మే 14 మనం న్యూస్:** కదిరి నియోజకవర్గం లోని కదిరి రూరల్ మండలం, కుమ్మరవశీడ్లపల్లి పంచాయతీ , లో ఉన్న దేవానంద్ కాలనీలో నూతనం నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాయదుర్గం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఇంతకముందు ఆలయ నిర్మాణం కోసం ఒక లక్ష 25 వేలు రూపాయలు విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆలయంలో ఆయనకు ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. పూజ అనంతరం డా. బత్తల హరిప్రసాద్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

### విద్యార్థుల ప్రతిభకు పట్టం

## 16న 'ఇన్ఫినిటీ' పురస్కారాల ప్రదానం



**కళ్యాణదుర్గం టౌన్ మే 14 మనం న్యూస్:** జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబుకు ఆహ్వానం పలికిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు ట్రస్ట్ సభ్యులు అనంతపురం సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యారంగంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ నెల 16వ తేదీ (శనివారం) నాడు భారీ స్థాయిలో 'ప్రతిభా పురస్కారాల' వేడుకను నిర్వహించనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు నిఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరియు ట్రస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. గురువారం ఆయన కార్యాలయంలో డీఈఓను కలిసిన సభ్యులు, ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు.

**కార్యక్రమ వివరాలు :** వేదిక వాసవి కల్యాణ మండపం, తేదీ: 16వ తేదీ, శనివారం విశేషంవిద్యార్థులకు సన్మానం,జ్ఞాపికల ప్రదానం.

**ప్రోత్సాహమే లక్ష్యం:** ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. "ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువులో రాణిస్తున్న విద్యార్థులను గుర్తించి, వారికి సరైన గుర్తింపు ఇవ్వడమే మా లక్ష్యం. ఈ పురస్కారాలు వారి భవిష్యత్తుకు చిన్నపాటి ఊతాన్నిస్తాయని నమ్ముతున్నాం," అని పేర్కొన్నారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని, ట్రస్ట్ సభ్యుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు, విద్యావేత్తలు, విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

# ఆర్డీటీ సేవలు దేశానికే ఆదర్శం : మంత్రి నారా లోకేష్

**-బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన**
**-జీవితాంతం ఆర్డీటీకి అండగా ఉంటాం -ఫాదర్ ఫెర్రర్ సేవలు అమోఘం - ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది**

—

**సత్యసాయి జిల్లా , మే 14 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రిని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ పెర్రర్ సమాధి వద్ద నివాళులు అర్పించారు. అనంతరం ఫాదర్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెరెర్ , కుమారుడు మంచో ఫెరెర్ లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో గత 55 ఏళ్లుగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ రంగాల్లో ఆర్డీటీ చేసిన సేవలు ప్రజల జీవితాలను మార్చాయని కొనియాడారు. ఆర్డీటీకి ఎప్పుడైనా సమస్య వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుంది. వ్యక్తిగతంగా కూడా పూర్తి సహకారం అందిస్తాను" అని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు కొనసాగేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంతో చర్చించి సహకరించారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీటీ సేవలను విస్తరించాలని, అన్ని జిల్లాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంచో ఫెరెర్ మాట్లాడుతూ, ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తామని పేర్కొన్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో పాటు జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మంత్రి నారా లోకేష్ ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి వైద్యులతో, రోగులతో మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆర్డీటీ ప్రతినిధులు మంత్రిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.మంత్రి పర్యటన సందర్భంగా పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బత్తలపల్లికి తరలివచ్చారు. మంత్రులు సవితమ్మ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, హిందూపూర్ ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనంతపురంలో జరిగిన పార్టీ సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్, కార్యకర్తలు గ్రూపులకు అతీతంగా పార్టీ బలోపేతానికి పనిచేయాలని సూచించారు.








## 20న దేశవ్యాప్త మెడికల్ షాపులుసమ్మె జయప్రదం చేయండి

**హిందూపురం (మనం న్యూస్) మే 14:** ప్రజారోగ్య పరిరక్షణతో పాటు కెమిస్టుల జీవనాధారం కోసం అఖిలభారత కెమిస్టుల సమాఖ్య పిలుపుమేరకు మే 20న హిందూపురం పట్టణంలో జరుగు మెడికల్ షాపుల బంద్ కార్యక్రమం జయప్రదం చేయాలని స్థానిక మెడికల్ షాప్ లఅసోసియేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణం లోగల ప్రెస్ క్లబ్ లో మెడికల్ షాపుల దుకాణదారులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సమ్మె వివరాలు వెల్లడించారు. ఇటీవల జరుగుతున్న ఆన్లైన్ మందుల అమ్మకాలు నిషేదించాలి. కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లు నిలిపివేయాలి.నకిలీ మందుల అమ్మకాని నివారించాలన్న డిమాండ్ తో




మే 20న మెడికల్ షాపులు బంద్ పాటించడం జరుగుతుందన్నారు. అయితే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హిందూపురం పట్టణంలో రెండు మెడికల్ షాపులు యధావిధిగా కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మిగిలిన మెడికల్ షాపులు అన్నియు ఒక్కరోజు మాత్రం బంద్ చేయడం జరుగుతుందన్నారు. ఆన్లైన్ మందుల విక్రయాలు కొన్ని సందర్భాల్లో ప్రజల ఆరోగ్యానికి హానికరం తో పాటు తమ జీవనోపాధికి కడుపు కొట్టే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ప్రక్క ఆన్లైన్ మందులు విక్రయాలు మరో ప్రక్క కార్పొరేట్ సంస్థలు డిస్కౌంట్లు పేరుతో వ్యాపారాలు చేస్తుండడంతో తమ చిన్న పాటి మెడికల్ షాపుల వ్యాపారానికి గండి కొడుతున్నారు తద్వారా తాము తీవ్రంగా నష్టపోయే దానికి అవకాశం ఉందని వాపోయారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక్కరోజు సమ్మె తలపెట్టడం జరిగిందన్నారు. ఎందుకు పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ షాపుల అసోసియేషన్ ప్రెసిడెంట్ పి శివకుమార్. సభ్యులు రాజేష్ ద్వారకనాథ్ అజంతుల్లా ఆనంద్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ డిమాండ్

**గుత్తి , మే 14:( మనం న్యూస్ ):** మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని, అలాంటి విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం గుంతకల్ పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయం ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం ఎంఈఓ కార్యాలయం ఇన్‌చార్జ్ కరిష్మా మేడంకు వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వి. వినోద్ మాట్లాడుతూ, గుత్తి మండలంలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్కూల్స్ ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేపడుతున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ఆ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదన్నారు. అలాగే పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయం నిషేధం ఉన్నప్పటికీ, కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. అదేవిధంగా అనుమతులు లేకుండా పాఠశాలలలోనే హాస్టళ్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కూడా చర్యలు



తీసుకోవాలని కోరారు. గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో బిల్డింగ్, ఫైర్ సేఫ్టీ, శానిటేషన్, ఆట స్థలం వంటి ప్రాథమిక నిబంధనలు కూడా పాటించడం లేదని, అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలను సమగ్రంగా తనిఖీ చేసి, విద్యాహక్కు చట్టాలకు అనుగుణంగా పనిచేసేలా ప్రత్యేక నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.
ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి. రాజేష్, గుత్తి మండల అధ్యక్షుడు పి. తన్వీర్, కార్యదర్శి బి. నవీన్, పట్టణ నాయకులు సాయి, ప్రభాస్, ఫిరోజ్, మనోజ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.